ప్రభుత్వ పాఠశాలల్లో అన్నిసౌకర్యాలు కల్పిస్తాం

అడ్డగూడూరు : కేజీబీవీలో ప్రహరీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, మార్చి 13 : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలకేంద్రంలో డీఎంఎస్ఎఫ్ నిధులు రూ.17 లక్షలు, ఉపాధి హామీ, ఎస్డీఎఫ్ నిధుల రూ. 77 లక్షలతో కేజీబీవీ పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీటీసీ గూడెపు భారతమ్మ, పీఆర్ ఏఈ శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోలెబోయిన లింగయ్యయాదవ్, నాయకులు కుకునూరి విష్ణువర్ధన్‌రెడ్డి, చేడే చంద్రయ్య, ఎస్ఓ సరిత పాల్గొన్నారు.

తరగతి గదిలోనే విద్యార్థుల భవిత నిర్మితం

మోత్కూరు : తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్ నిర్మితమవుతుందని, జ్ఞాన సంపదను పెంపొందించుకోవడం విద్యార్థులు కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని తిరుమలగిరిలో వచ్చే విద్యాసంవత్సరం నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మోత్కూరులో ఆర్టీసీ బస్సు డిపో, మినీ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో సీసీ కెమెరాలతో ఏర్పాటుతో పాటు వాచ్‌మన్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో శాలువా కప్పి సామేల్‌ను సన్మానించారు. పాఠశాల విద్యార్థులు పలు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, కమిషనర్ శ్రీకాంత్, హెచ్ఎం తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాంప్రసాద్, అంజయ్య, వెంకన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య



తుర్కపల్లి : వేల్పుపల్లిలో బీటీరోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి, మార్చి 13: గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 2.50 కోట్లతో మండలంలోని వేల్పుపల్లి నుంచి జంగారెడ్డికుంట తండా, గుజ్జవాని కుంటతండా వరకు బీటీరోడ్డుతో పాటు చిన్నలక్ష్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పొట్టిమర్రితండా నుంచి నాగాయపల్లి వరకు, అలాగే ఉపాధి హామీ నిధుల నుంచి పెద్దతండా, బీల్యాతండాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలుపడానే హర్షిస్తూ మండల ఆ సంఘం నాయకులు ప్రభుత్వ విప్ ఐలయ్యతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు గిద్దె కర్ణాకర్, కోమటిరెడ్డి సంతోషభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడికి సువర్ణపుష్పార్చన

యాదగిరిగుట్ట, మార్చి13 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో సువర్ణపుష్పార్చన బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆర్జిత పూజల్లో భాగంగా ప్రధానాలయ ముఖ మండపంలో సువర్ణమూర్తులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా బంగారు పుష్పాలతో దేవేరులను అర్చించారు. మన్యుసూక్త పారాయణం చేశారు. ప్రత్యేకంగా బంగారంతో తయారు చేసిన 108 పుష్పాలతో శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చించారు. తెల్లవారు జామునే అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామి వారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామివారికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు.

అత్యంత వైభవంగా దర్బార్ సేవ

స్వామివారికి సాయంత్రం వేళలో దర్బార్ సేవ వైభవంగా చేపట్టారు. రాత్రి వేళలో శ్రీస్వామివారి తిరువారాధన చేపట్టి, స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ. 15,30, 315 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ రామకృష్ణారావు తెలిపారు.

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గాదరి పరామర్శ

కొండంపేటలో వెంకన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు,మార్చి 13: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో బుధవారం మండలంలోని చౌళ్లరామారం గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పరామర్శించారు. అలాగే కొండంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గొలుసుల వెంకన్న ఇటీవల మరణించడంతో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ధర్మేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్లు చిప్పలపల్లి మహేంద్రనాథ్, తీపిరెడ్డి మేఘారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, మాజీ సర్పంచ్ ఇటికాల కుమారస్వామి, నాయకులు పూలపల్లి జనార్దన్‌రెడ్డి, కన్నెబోయిన ఏలేందర్, కుకునూరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్సరీల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చౌటుప్పల్‌రూరల్, మార్చి 13: వేసవి ఎండలు ఎక్కువగా ఉన్నందున నర్సరీల్లో మొక్కల సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యకార్యనిర్వహణ అధికారి శోభారాణి అన్నారు. మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో బుధవారం ఆమె పర్యటించారు. నీటి ఎద్దడి తట్టుకొనేందుకు రూపొందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనుల అమలును పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీఓ నర్సింహారావు, ఏపీఓ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ఎండిన పాలాల పరిశీలన

వరిపొలాలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 13 : ఎండిపోయిన వరిపొలాలను సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ బుధవారం పరిశీలించారు. మండలంలోని వడపర్తి గ్రామం లో సాగునీళ్లు లేక తీవ్రంగా ఎండిపోయిన వరిని పరిశీలించి ప్ర త్వం వెంటనే రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఉడుత నర్సింహ, మారగోని జంగయ్య, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, ఆంజనేయులు, రైతు లు వెంకటయ్య, ఒంగేటి కొండల్‌రెడ్డి, రాముడు, శంకర్ పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల విగ్రహావిష్కరణ

మొల్ల విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి అర్బన్, మార్చి 12: భువనగిరి పట్టణంలోని కుమ్మరివాడలో ఏర్పాటు చేసిన కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణాన్ని తెలుగులో రచించి మొల్లమాంబ మహిళా లోకానికి ఆదర్శంగా నిలించి దన్నారు. 15వ శతాబ్దానికి చెందిన మహోన్నతమైన మహిళా శక్తి అని అన్నారు. మొల్ల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ అన్నారు. కుమ్మరి కులస్తులు నేటికి అన్ని రంగాల్లో వెనుకంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ, సభ్యులు తాడూరి అంజయ్య, బాలశంకర్, రాజ్‌కుమార్, చంద్ర య్య, భిక్షపతి, సురేశ్, ఎదునూరి మల్లేశ్ పాల్గొన్నారు.

నేడు పోచంపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

భూదాన్ పోచంపల్లి : మండలంలోని పిలా యిపల్లి, జూలూరు, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి, ఇంద్రియాల గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పర్యటించనున్నట్లు ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు.

కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ హాజరు కావాలని కోరారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తా

● మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరి అర్బన్, మార్చి 12: పట్టణంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎజెండాలో పొందుపర్చిన 41 అంశంలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నమన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కౌన్సిలర్లు, మహిళా సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుంజు రెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఇంటి స్థలాలకు కేటాయించాలి : సీపీఐ

కలెక్టర్‌రేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 10 : మండలంలోని హన్మపురం గ్రామ సర్వే నంబర్ 28 లో 76 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇంటి స్థలాలకు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌ఎదుట బుధవారం ధర్నా నిర్వహించి అనంతరం స్పెషల్ కలెక్టర్ జయశ్రీకి వినతి పత్రం అందజేసి కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ , భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేశ్, నాగపురి యాదగిరి, మారగోని ప్రవీణ్ కుమార్, బండారి ప్రభాకర్, రవీందర్ రెడ్డి, నరసింహ, ఏనుగు సుస్మిత, పత్తి వెంకటమ్మ, సుధారాణి, బండి లలిత, స్వర్ణలత, కలమ్మ పాల్గొన్నారు

ఫ్రీ స్కూల్ బోధనా పద్ధతులపై అవగాహన

బొమ్మలరామారం: ఫ్రీ స్కూల్ బోధన గురించి తల్లులకు వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి

బొమ్మల రామారం, మార్చి 13: పోషకవారోత్సవంలో భాగంగా మండలం కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లులు, బాలింతలకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి ఆధ్వర్యంలో ఫ్రీ స్కూల్ బోధన పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కరుణ, తేజ, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

గుండాల :గర్భిణులు తప్పని సరిగా పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ అన్నారు. మండలంలోని పాచిల్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పందుల రాణి, వర్కర్ పాలడుగు హేమలత,పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన

తుర్కపల్లి : తిరుమలాపురంలో అవగాహన కల్పిస్తున్న ఏపీఓ నర్సయ్య

తుర్కపల్లి, మార్చి 13 : మండలంలోని తిరుమలాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం పని ప్రదేశంలో పని చేసే కూలీలకు ఏపీఓ నర్సయ్య ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ప్రలోభాలకు గురి కాకుండా మంచి నాయకులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈసీ యశోద, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్ తదితరులున్నారు.

'ఆరుతడి పంటలతో అధిక లాభం'

మల్యాల సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానవన అధికారి సైదులు

బొమ్మలరామారం, మార్చి 13 : ఉద్యానవన, ఆరు తడి పంటల సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ అధికారి సైదులు సూచించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్యాల గ్రామ రైతు వేదికలో గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణలో భాగంగా కూరగాయల సాగులో సస్యరక్షణ పద్ధతులు, అయిల్ ఫామ్ సాగుకు కేంద్రం,రాష్ట్రం ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓలు పద్మ, వెంకటేశ్, రాజశేఖర్, వరలక్ష్మి, మౌనిక, కావ్య పాల్గొన్నారు

'నేడు లింగబస్వేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు'

బీబీనగర్, మార్చి 13 : మండలంలోని పడమటిసోమారం గ్రామ లింగబస్వేశ్వర స్వామి ఆలయ హుండీని గురువారం లెక్కించనున్నట్లు ఈఓ నరేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుడి ఆలయంలో పూర్ణ ప్రతిష్ఠ పూజలు

రాజాపేటలో ప్రతిష్ఠ విగ్రహాల వద్ద పూజలు చేస్తున్న ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు

రాజాపేట, మార్చి 13 : మండలంలో రేణికుంట శివారులో నూతనంగా నిర్మిస్తున్న సంకల్ప సిద్ధి వేంకటేశ్వరాలయంలో పీఠాధిపతిపతులు శ్రీమాన్ బిక్కవోలు కేశవాచార్య దైవజ్ఞశర్మ, శ్రీమాన్ బీవీఆర్‌బీజీర్‌కే గౌతమ్ కృష్ణ ఆధ్వర్యంలో పూర్ణప్రతిష్ఠ పూజలు బుధవారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సంకల్పం, పుణ్యాహవాచనం యాగమందిర పూజ, యాగశాల ప్రవేశం, వాస్తు పూజ, ప్రధాన కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, నవగ్రహ ఆరాధనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు బద్రీనాథ్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డి, రాఘవేంద్ర, శ్రీనివాస్‌రావు, నరేశ్ పాల్గొన్నారు.

యాగశాలకు భూమి పూజ

యాగశాలకు భూమి పూజ చేస్తున్నతడక లతావెంకటేశం, తడక గౌరీ శంకర్

భూదాన్ పోచంపల్లి మార్చి 13 : పట్టణ కేంద్రంలోని భక్తాంజనేయస్వామి ఆలయం లో యాగశాలకు జిల్లా చేనేత నాయకులు, తడక లతావెంకటేశం, తడక గౌరీశంకర్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కడవేరు వెంకటేశం, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, ప్రతినిధులు అంకం పాండు, కుడికాల సృజన, భోగ స్వామి, సురపల్లి రాము, కర్నాటి అరవింద్, భోగ విజయ్‌కుమార్, సీతా కృష్ణ, ముసునూరి యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా బసవ లింగేశ్వరస్వామి రథోత్సవం

రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

భూదాన్ పోచంపల్లి ,మార్చి 13 : మున్సిపాలిటీ పరిధిలోని గంగాపార్వతీ సమేత బసవ లింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారంరథోత్సవంలో నిర్వహించారు. రథంపై ఉత్సవ మూర్తులను ప్రతిష్ఠించి పురవీధుల్లో ఊరేగించారు. మహిళల కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం,ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, నక్కల రాజిరెడ్డి, సన్న నరసింహ, అంకం వినోద్, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

'సబ్సిడీ సోలార్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

దరఖాస్తులు స్వీకరిస్తున్న రమేశ్

ఆలేరు రూరల్, మార్చి 13 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ సోలార్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ హెడ్ పోస్టాఫీస్ పోస్టల్ అసిస్టెంట్ రచ్చ రమేశ్ సూచించారు. మండలంలోని కొలనుపాకలో గురువారం సోలార్ ప్లేట్స్ పథకానికి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను నమోదు చేసుకున్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ మీ దగ్గరులోని పోస్టాఫీసును సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ నగేశ్

ఆత్మకూరు(ఎం), మార్చి13: మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి యాదమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబానికి బుధవారం మాజీ సర్పంచ్ జన్నాయికొడె నగేశ్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి రూ.5 వేల ఆర్థికసాయం అందజేసి సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. వారి వెంట మాజీ ఉపసర్పంచ్ నవ్య, మల్లేశం, మురళీకృష్ణ తదితరులున్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ అఖిల

టాలెంట్ టెస్ట్‌లో కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని ప్రతిభ

భువనగిరి అర్బన్, మార్చి 12: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 11న నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో కృష్ణవేణి విద్యార్థి రిత్వీక ప్రతిభ చూపి ప్రథమ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ అఖిల అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

రామన్నపేట: వెల్లంకి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

రామన్నపేట, మార్చి 13: మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, రాజకీయనాయకులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఇన్‌చార్జి హెచ్ఎం బొమ్మగోని లక్ష్మయ్య, ఉపాధ్యాయులు బోయరాములు, ఇడేం రాజబాబు, గంజి వెంకటగిరి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్ పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోచంపల్లి: లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో..

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆలేరురూరల్, మార్చి 13 :పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కొలనుపాక జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రామచంద్రయ్య అన్నారు. మండలంలోని పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, కలీల్, లక్ష్మణ్‌నాయక్, సైదా, మాధవి, రీష్మ, శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రణాళికతో చదివితే విజయం

ఆత్మకూరు(ఎం): పదో తరగతి విద్యార్థులు ప్రణాళికంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్‌సైన్స్ సీనియర్ ఉపాధ్యాయుడు చింతోజు శ్రవణ్‌కుమార్ అన్నారు. పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పరీక్షలు అనగానే ఏలాంటి భ యాందోళనకు గురికాకుండా ధైర్యంగా రాయాలన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

తుర్కపల్లి :విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని హెచ్ఎం మాలతి అన్నారు. మండలంలోని మాదాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల్లో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఆలేరు రూరల్ : కొలనుపాక సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం రామచంద్రయ్య

ఆత్మకూరు(ఎం) లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాలలో విద్యార్థులు బుధవారం వీడ్కోలు నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మాదాపురం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల నృత్యం

పోచంపల్లి: జడ్పీ ఉన్నత పాఠశాలలో..